VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శుక్రవారం 06 మార్చి 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 201

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

టీ20 ప్రపంచకప్ ఫైనల్లో భారత్

# కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు



**హైకోర్టుకు వివరించిన తెలంగాణ ప్రభుత్వం**

**అవతకవకలు, డబ్బు దుర్వినియోగంపైనే దృష్టి**

**తదుపరి విచారణ 12కు వాయిదా వేసిన కోర్టు**

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ ఏర్పాటు వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హైకోర్టుకు స్పష్టం చేశారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందని తెలిపారు. ఎవరినో టార్గెట్ చేసేందుకు జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఏర్పాటు చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. గురువారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఏర్పాటు.. అందించిన నివేదికపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఏజీ, పిటిషనర్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని స్పష్టం చేశారు.



2లో

## కుదుట పడ్డ స్టాక్ మార్కెట్లు

నష్టాల నుంచి స్వల్పంగా లాభాల్లోకి



2లో

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు

వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం

## మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ



2లో

**మురుగు శుద్ధి కేంద్రాలపై అశ్రద్ధ**

**కాంగ్రెస్‌ది విధ్వంస పాలన**

**నాగోల్ సమీపంలో మూసీని పరిశీలించిన కెటిఆర్ బృందం**

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది.



# ముగిసిన రాజ్యసభ నామినేషన్లు ఏకగ్రీవం

**కాంగ్రెస్ నుంచి ఇద్దరు, ఒక ఇండిపెండెంట్ పోటీ**

**పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయించని ఇండిపెండెంట్**



ఇక తెలంగాణ నుంచి మరో రాజ్యసభ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు దాదాపు 16 మంది పోటీ పడ్డారు. ఆ జాబితాలోని ఎవరికి ఈ రాజ్యసభ స్థానం దక్కుతుందంటూ తీవ్ర ఉత్కంఠ సైతం నెలకొంది. అందుకోసం బుధవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అగ్రనేతలతో వరుస భేటీలు అయ్యారు. చివరకు తన సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు చేయించుకున్నారు.



హైదరాబాద్: రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. నామినేషన్లు ముగ్గురు వేసినా, ఇండిపెండెంట్‌గా వేసిన సాయి అనే వ్యక్తి నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయాల్సి ఉన్నా, అతను కేవలం నామినేషన్ వేశారు. దీంతో స్క్రూటినీలో చెల్లుబాటు కాదు. ఈ కారణంగా ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈ నామినేషన్లను ఎన్నికల అధికారి పరిశీలించనున్నారు. ఎమ్మెల్యేల సంతకాలు లేని ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించనున్నారు. దాంతో అభిషేక్ మను

సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థులు నిలవనున్నారు. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బరిలో నిలపలేదు. గతంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన అభిషేక్ మను సింఘ్వీ పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరోసారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించింది.

# నేటి నుంచి 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'

**99 రోజుల కార్యాచరణ అమలు**

**ఉద్యోగ మేళాలతో లక్ష మందికి కొలువులు**

**ఇందిరా మహిళాశక్తి భవనాల ప్రారంభం**

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**

**నిరంతర ప్రక్రియగా రేషన్‌కార్డుల పంపిణీ**




### ఇప్పటికే రెండు సార్లు..

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 2023 డిసెంబరు 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలను నిర్వహించింది. 2025 జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు రెండోసారి ఈ కార్యక్రమం చేపట్టింది. ఇప్పటికే రెండు సార్లు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో గ్రామ, వార్డు సభల ద్వారా ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకు చేరింది. అర్జీలు స్వీకరించడంతోపాటు క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుంది. రెండు విడతల్లో ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సలహాలు, అర్జీల ఆధారంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసింది. ఇప్పుడు మూడో సారి నిర్వహిస్తోంది.

హైదరాబాద్: రాష్ట్రంలో శుక్రవారం నుంచి జూన్ 12 వరకు 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' పేరిట 99 రోజుల కార్యాచరణను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం మూడోసారి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోతోందని సీఎంవో ఓ ప్రకటనలో తెలిపింది. గ్రామ, వార్డు సభలు నిర్వహించి ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరించడం.. పది వారాలపాటు వారానికో ప్రత్యేక విభాగం, శాఖ కార్యక్రమాలపై వారోత్సవాలను ప్రభుత్వం చేపట్టనుంది. అన్ని జిల్లాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహించి లక్ష మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 'ఇందిరా మహిళాశక్తి' కింద కొత్తగా వ్యాపారాభివృద్ధికి అవకాశాలు గుర్తించడంతోపాటు అన్ని జిల్లాల్లో ఇందిరా మహిళాశక్తి భవనాలను ప్రారంభించనుంది. 99 రోజుల కార్యక్రమంలో సర్పంచి నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకు ప్రజాప్రతినిధులందరినీ భాగస్వాములను చేయనుంది. మండల, పట్టణ, నియోజకవర్గ కేంద్రాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు, ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి.. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను వివరించనుంది.

# రాజ్యసభకు నితీశ్ నామినేషన్

## హాజరైన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా

పాట్నా: బీహార్ సీఎం నితీశ్ కుమార్ గురువారం రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి ఖ్యాతి సింగ్ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ నామినేషన్ పేపర్లను అందజేశారు. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసినట్లు నితీశ్ తన ఎక్స్‌లో వెల్లడించారు. ఈ కార్యక్రమం కోసం అమిత్ షా పాట్నాకు వచ్చారు. ఆయనకు సిఎం నితీశ్ స్వాగతం పలికారు.



## కుదుట పడ్డ స్టాక్ మార్కెట్లు

### నష్టాల నుంచి స్వల్పంగా లాబాల్లోకి




ముంబై: పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల కారణంగా గత మూడు సెషన్లలో భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు గురువారం కోలుకున్నాయి. అణు ఒప్పందం విషయంలో ఇరాన్ కాస్త వెనక్కి తగ్గినట్టు ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడడం సూచీలపై పాజిటివ్ ప్రభావాన్ని చూపింది. అలాగే కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా కొన్ని సానుకూల సంకేతాలు సూచీలను లాభాల వైపు నడిపించాయి. అలాగే డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి కాస్తంత కోలుకుంది. అలాగే ఆయిల్, గ్యాస్ రంగ స్టాక్స్‌లో కొనుగోళ్లు కూడా కలిసొచ్చాయి. చివరకు సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి .గత సెషన్ ముగింపు (79,116)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 400 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో దాదాపు 1200 పాయింట్లు లాభపడి 80,303 వద్ద ఇంట్రాడే గరిష్ఠానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 811 పాయింట్ల లాభంతో 79,927 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 285 పాయింట్ల నష్టంతో
24,765 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో మాజగాన్ డాక్, నాల్కో, బ్లూ స్టార్, బీఎస్ లిమిటెడ్, పెట్రోనాట్ ఎల్ఎన్‌జీ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఆయిల్ ఇండియా, కేపీఐటీ టెక్, ఎంఫసిస్, కోఫోర్జ్, పెర్సిస్టెంట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 867 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 300 పాయింట్లు ఆర్జించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 91.60గా ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్ఎస్‌సీ బోర్డులు పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి.
విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి.
అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్‌సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.

## నేటి నుంచి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక

హైదరాబాద్: 'ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 6 నుంచి 15 వరకు పది రోజులపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్టు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది. నేటి నుంచి ఈ డ్రైవ్ కొనసాగనుంది. గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు, పరిశుభ్రత, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్ బుధవారం ఉత్వర్వులు జారీ చేశారు. పది రోజుల కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేక నోడల్ సెల్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ పురోగతి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. '6న ఉమ్మడి జిల్లా స్థాయిలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. మంచి పనితీరు కనబర్చిన కార్యాలయాలు, సంస్థలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పత్రాలు అందించాలని' ఉత్తర్వులో ఆయన వెల్లడించారు.

# దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు



అమరావతి,: జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోనూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటరింగ్‌లో భాగం చేస్తామన్నారు. రిటైర్మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ



హైదరాబాద్: మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శు ద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకుండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి
కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

# టీ20 ప్రపంచకప్ ఫైనల్లో భారత్




భయపెట్టిన బెతెల్: ఇంగ్లాండ్ ముందు కొండంత లక్ష్యం. ఆ జట్టు ధాటిగానే ఆరంభించినా.. భారత్ కూడా దెబ్బతీసింది. చకచకా మూడు వికెట్లు పడగొట్టింది. సాల్ట్ (5)ను హార్దిక్, బ్రూక్ (7)ను బుమ్రా, బట్లర్ (25)ను వరుణ్ ఔట్ చేశారు. ఇంగ్లాండ్‌ను ఆరు ఓవర్లలో 68/3కు పరిమితం చేసిన భారత్.. మ్యాచ్‌పై పట్టు సాధించినట్లే కనిపించింది. కానీ ఇంగ్లాండ్ అంత తేలికగా వదల్లేదు. విధ్వంసక బ్యాటింగ్‌తో భారత్‌ను భయపెట్టింది. బెతెల్ ఎడాపెడా ఫోర్లు, సిక్సులు బాదేస్తూ స్కోరు బోర్డును ఉరకలెత్తించాడు. జట్టు స్కోరు 95 వద్ద బాంటన్ (17)ను అక్షర్ ఔట్ చేసినా.. జాక్స్ రూపంలో మరో చక్కని భాగస్వామి దొరకడంతో బెతెల్ నిర్దాక్షిణ్యమైన బ్యాటింగ్‌ను కొనసాగించాడు. జాక్స్ కూడా భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. స్పిన్నర్లు వరుణ్, అక్షర్‌లను వీళ్లు అలవోకగా ఎదుర్కొన్నారు. 13.5 ఓవర్లలో 172/4తో ఇంగ్లాండ్ తిరుగులేని స్థితిలో నిలిచింది. భారత్ తీవ్ర ఒత్తిడిలో పడ్డ ఆ దశలో.. ఇంగ్లాండ్ విజయావకాశాన్ని సృష్టించుకుంది. ఆ స్థితిలో అక్షర్ పటేల్ అద్భుత ఫీల్డింగ్, దూబె క్యాచ్‌తో జాక్స్ వెనుదిరగడంతో ప్రమాదకర భాగస్వామ్యానికి తెరపడింది. అది ఉపశమనాన్నిచ్చినా భారత్‌పై ఒత్తిడి తగ్గలేదు. జోరుమీదున్న బెతెల్.. సామ్ కరన్ (18) అండగా వేట కొనసాగించాడు. అర్ష్‌దీప్ దారాళంగా పరుగులివ్వడంతో ఇంగ్లాండ్ పని తేలికైంది. కానీ బుమ్రా అద్భుత బౌలింగ్‌తో భారత్‌ను గట్టెక్కించాడు. 16వ ఓవర్లో 8 పరుగులే ఇచ్చిన అతడు.. తర్వాతి ఓవర్లో అర్ష్‌దీప్ 16 పరుగులిచ్చి జట్టును ఇబ్బందిలో నెట్టాక మళ్లీ గొప్పగా బౌలింగ్ చేశాడు. బెతెల్, కరన్‌లకు కళ్లెం వేస్తూ 18వ ఓవర్లో 6 పరుగులు మాత్రమే ఇచ్చాడు. అయితే అక్కడితో అతడి బౌలింగ్ కోటా పూర్తయింది. ఆఖరి రెండు ఓవర్లలో 39 పరుగులు అవసరమైనా.. బెతెల్ క్రీజులోనే ఉండడంతో ఇంగ్లాండ్ రేసులోనే ఉంది. 19వ ఓవర్లో హార్దిక్ తొలి బంతికే సిక్స్ కొట్టి బెతెల్ సెంచరీ పూర్తి చేశాడు. అయితే హార్దిక్ తర్వాతి అయిదు బంతుల్లో మూడు పరుగులే ఇచ్చి కరన్‌ను వెనక్కి పంపాడు. ఆఖరి ఓవర్లో (దూబె) ఇంగ్లాండ్‌కు 30 పరుగులు అవసరం కాగా.. తొలి బంతికే బెతెల్ రనౌటయ్యాడు. తర్వాతి రెండు బంతుల్లో దూబె రెండు పరుగులే ఇవ్వడంతో భారత్ విజయం ఖాయం కాగా.. చివరి మూడు బంతులకు ఆర్చర్ సిక్సర్లు బాదేశాడు.సంజు ధనాధన్: టీమ్‌ఇండియా భారీ స్కోరు సాధించిందంటే ప్రధాన కారణం శాంసన్ అదిరే బ్యాటింగే. చెలరేగి ఆడిన అతడు.. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నందుకు ఇంగ్లాండ్ చింతించేలా చేశాడు. మరో ఓపెనర్ అభిషేక్ మాత్రం పేలవ ఫామ్‌ను కొనసాగిస్తూ రెండో ఓవర్లోనే పెవిలియన్ బాట పట్టాడు. కానీ శాంసన్ జోరును అతడి నిష్క్రమణ ఆపలేకపోయింది. పేసర్ ఆర్చర్ ఊహించినట్లే షార్ట్ బంతులతో అతణ్ని పరీక్షించాడు. కానీ ఆ బంతులను శాంసన్ అలవోకగా ఎదుర్కొన్నాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లో అతడి షార్ట్ బంతికి ఫైన్ లెగ్‌లోకి సిక్స్ కొట్టి అభిమానులను ఉర్రూతలూగించాడు. ఆర్చర్ స్లో బంతులకూ శాంసన్ పడలేదు. 15 పరుగుల వ్యక్తిగత స్కోరు బ్రూక్ క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన శాంసన్.. అవకాశాన్ని పూర్తిగా అందిపుచ్చుకున్నాడు. ఎడాపెడా ఫోర్లు, సిక్సులు కొడుతూ సాగిపోయాడు. 26 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ కూడా చెలరేగడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. 9వ ఓవర్లోనే స్కోరు వంద దాటింది. తర్వాతి ఓవర్లో ఇషాన్ ఔట్ కావడంతో 97 పరుగుల భాగస్వామ్యానికి తెరపడ్డా.. దూబెతో కలిసి మరో విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు శాంసన్. శాంసన్‌తో పాటు దూబె కూడా ధాటిగా ఆడడంతో 13 ఓవర్లలో 160/2తో భారత్ తిరుగులేని స్థితిలో నిలిచింది. తర్వాతి ఓవర్లో శాంసన్ నిష్క్రమించినా.. దూబె, తిలక్ (21), హార్దిక్ (27) బ్యాట్ ఝుళిపించడంతో ఆఖరి అయిదు ఓవర్లలో భారత్ 86 పరుగులు రాబట్టింది.
భారత్ ఇన్నింగ్స్: శాంసన్ (సి) సాల్ట్ (బి) జాక్స్ 89; అభిషేక్ శర్మ (సి) సాల్ట్ (భి) జాక్స్ 9; ఇషాన్ కిషన్ (సి) జాక్స్ (బి) రషీద్ 39; దూబె రనౌట్ 43; సూర్యకుమార్ (స్టంప్డ్) బట్లర్ (బి) రషీద్ 11; హార్దిక్ రనౌట్ 27; తిలక్ వర్మ (బి) ఆర్చర్ 21; అక్షర్ పటేల్ నాటౌట్ 2; వరుణ్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 12 మొత్తం: (20 ఓవర్లలో 7 వికెట్లకు) 253; వికెట్ల పతనం: 1-20, 2-117, 3-160, 4-190, 5-212, 6-236, 7-251; బౌలింగ్: ఆర్చర్ 4-0-61-1; జాక్స్ 4-0-40-2; ఒవర్టన్ 3-0-36-0; సామ్ కరన్ 4-0-53-0; అడిల్ రషీద్ 4-0-41-2; డాసన్ 1-0-19-0ఇంగ్లాండ్ ఇన్నింగ్స్: సాల్ట్ (సి) అక్షర్ (బి) హార్దిక్ 5; బట్లర్ (బి) వరుణ్ 25; బ్రూక్ (సి) అక్షర్ (బి) బుమ్రా 7; బెతెల్ రనౌట్ 105; బాంటన్ (బి) అక్షర్ 17; జాక్స్ (సి) దూబె (బి) అర్ష్‌దీప్ 35; సామ్ కరన్ (సి) తిలక్

# స్థానిక సంస్థల స్వావలంబనకు కట్టుబడి ఉన్నాం

అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పీ ఎన్నికలను విభజించిన జిల్లాల ప్రాతిపదికన నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు .. ఇందుకు అనుగుణంగా కసరత్తు జరుగుతోందని.. పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీల పునర్విభజనపైనా న్యాయపరమైన అడ్డంకులు ఏవీ లేవని చెప్పారు. 'స్థానిక సంస్థల స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అసెంబ్లీ లో స్పష్టం చేశారు పవన్. అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలను బలోపేతం చేసే చర్యలను తీసుకున్నాం అన్నారు.. అలాగే రహదారుల విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం చెట్లను తొలగించేటప్పుడు అక్కడ ఎలాంటి ప్రత్యామ్నాయం తీసుకురావాలనే దానిపై పరిశీలన జరుపుతున్నాం అన్నారు.. పర్యావరణ ప్రేమికుడిగా ఈ విషయంలో అన్ని వైపులా ఆలోచించి పచ్చదనాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం అన్నారు.. కేవలం చర్యలు తీసుకోవడమే కాదు.. భవిష్యత్తులోనూ చెట్లను, వృక్షాలను సంరక్షించేలా బలమైన చట్టం తీసుకొచ్చేందుకు ఆలోచిస్తున్నాం అన్నారు.. ఇది కఠినంగా అమలు చేస్తేనే పచ్చదనానికి భరోసా దొరుకుతుందన్నారు పవన్ కల్యాణ్. నాటే ప్రతి మొక్కకు జియో ట్యాగ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటుతున్నారు తప్పితే.. వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవడం లేదన్నారు పవన్? సభ్యులు నా దృష్టికి తీసుకొచ్చారు. పచ్చదనం సంరక్షణకు సభ్యుల నిశిత దృష్టిని అభినందిస్తున్నాను. అదే విధంగా ఇక మీదట అటవీ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసేవాటికి, నాటే ప్రతి మొక్కకు జియో ట్యాగ్ వేసే పక్రియ అమలు చేయాలని భావిస్తున్నాం అన్నారు పవన్? నర్సరీల దగ్గర నుంచే దీనికి ప్రత్యేక వ్యవస్థను అమలు చేసేలా ఓ ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తాం. అన్నారు.. బెంగళూరు నర్సరీల్లో అమలు చేస్తున్న అత్యాధునిక విధానాలను పరిశీలిస్తున్నాం.అన్నారు పవన్.. మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణకు తగిన ప్రాధాన్యం ఇస్తాం అన్నారు.

# చట్టసభలను మత రాజకీయ వేదికగా చేస్తారా

విజయవాడ: లడ్డూ పేరుతో మతరాజకీయాలు చేసి రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టించవద్దని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. బుధవారం రాష్ట్ర శాసన మండలిలో లడ్డుపై జరిగిన చర్చ సందర్భంగా చైర్మన్ స్థానంలో ఉన్న వ్యక్తిని ఉద్దేశించి మీరు క్రిస్టియన్ అని సంబోధించడం ద్వారా చట్టసభలను మత రాజకీయాలమయం చేసి భ్రష్టు పట్టించటం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని దారుణంగా అవమానించడమేనని తెలిపారు. ఈ వ్యాఖ్యలను సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకొని భవిష్యత్‌లో మతాన్ని రాజకీయాలకు వాడుకోకుండా నిరోధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొద్దికాలంగా తిరుమల లడ్డు కల్తీ/అవినీతిపై జరుగుతున్న చర్చ సందర్భంగా ఉద్దేశపూర్వకంగానే మత రాజకీయాలను చొప్పిస్తున్నారని తెలిపారు. అవినీతికి పాల్పడిన వారు ఎవరైనా వారిపై చర్య తీసుకోకుండా వివిధ మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేయడం గర్హనీయమని తెలిపారు. ఇందుకు అధికార పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షమూ బాధ్యత వహించాలని పేర్కొన్నారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలను నిరసించాల్సిందిగా రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. సిట్ నివేదిక బయట పెట్టకుండా శాసనమండలి సభ్యులకు ఒకనోటు అందించడం ద్వారా వాస్తవాలను తొక్కిపెట్టాలన్న దుర్బుద్ధి కనిపిస్తోందని తెలిపారు. ఆ నివేదికను బట్టబయలు చేసి దాని ఆధారంగా అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. లడ్డు నాణ్యత తగ్గడానికి, అవినీతికి ఇప్పటివరకు రాష్ట్రాన్ని పాలించిన పార్టీల ప్రభుత్వాలదే బాధ్యతని పేర్కొన్నారు. ఏ చర్యలూ తీసుకోకుండా ప్రజల విశ్వాసాలతో రాజకీయాలు చేయాలనుకోవడం తీవ్రమైన నేరమని, ఇప్పటికైనా ఇలాంటి మత విద్వేష రాజకీయాలను మానుకొని అధికార కూటమి అభివద్ధి, ప్రజా సంక్షేమం, తక్షణ సమస్యల

వేగుచుక్క
సీతన కలం గొంతుక...

# సెక్స్ వృత్తి ఈ తరంతో ఆగిపోవాలి.

- సిపి సాయి చైతన్య పిలుపు. స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో.. అంతర్జాతీయ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

తప్పని పరిస్థితుల్లో ఎంచుకున్న ఈ సెక్స్ వృత్తిని ఈ తరంతో వదిలి భవిష్యత్ తరాలకు పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిజామాబాద్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. సాయి చైతన్య మరియు జిల్లా సంక్షేమ అధికారిని డి.పద్మ అనిల్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి లో గల స్నేహ సొసైటీ పర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు కార్యక్రమాన్ని సిపి సాయి చైతన్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్నేహ సొసైటీ పర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, జిల్లా సంక్షేమ అధికారి డి. పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, తప్పని పరిస్థితుల్లో ఈ వృత్తిని ఎంచుకోనీ తమ కుటుంబాన్ని పోషించుకోవడం జరుగుతుందని తెలిపారు.. కానీ ఇదే వృత్తిపై ఆధారపడి జీవనం పూర్తిగా కొనసాగించరాదని సూచించారు. ఈ వృత్తి మీ తరం వరకే ఆగిపోవాలని తెలిపారు. తమ పిల్లలు కూడా ఈ వృత్తిని ఎంచుకొని వారి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులుగా మీపై ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అలాగే సెక్స్ వర్కర్లకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయన్నారు. మీ హక్కుల కోసం పోలీస్ శాఖ , షీ టీమ్, భరోసా సెంటర్ అందుబాటులో ఉందని తెలిపారు.. తమ వద్దకు వచ్చే వారు డ్రగ్స్ గంజాయి ఇతరత్రా మత్తు పదార్థాలు వాడి రావడం జరుగుతుందని అటువంటి సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే కొంతమంది తమ వద్దకు వచ్చే వారి పట్ల దౌర్జన్యాలకి హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పాల్పడుతూ ఉండడం జరుగుతుందని తెలిపారు.అలాంటి దాడులు సెక్స్ వర్కర్లపై చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అనంతరం ఈ కార్యక్రమంలో విశేష సేవలు అందించిన సిబ్బంది ని మరియు పీర్ ఎడ్యుకేటర్లను ఆఫీస్ సిబ్బందిని మరియు మహిళా సెక్స్ వర్కర్లను సన్మానించడం జరిగిందనీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సిద్దయ్య , జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు ఏ పురుషోత్తం మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఏ. వికాస్, డిపిఎం సుధాకర్, సిపిఓ మొయిజ్ అహ్మద్ ,సఖి సెంటర్ అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, స్నేహ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యులు,తాటి వీరేశం గుప్తా, ప్రాజెక్ట్ ఆఫీసర్ వయోజన విద్య వెంకటేశ్వరరావు తదితరులు స్నేహ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ శివ మరియు ఎస్ ఎస్ కె మేనేజర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థులు.




**వేగుచుక్క న్యూస్, సిరికొండ:**

మహబూబాబాద్ పట్టణ క్రీడామైదానంలో ఈ నెల 7నుండి 9 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ (అండర్ 14) సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఎ. అజయ్ మరియు బి. వర్షిత్ ఎంపిక అయ్యారు.గత నెల తొర్లికొండలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎ. అజయ్ మరియు బి. వర్షిత్ లను పాఠశాలలో గురువారం ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పైన ఆసక్తిని పెంచుకోవాలని, నిరంతర అభ్యాసం వలన నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, లింగం, సాహెబ్ రావ్ మరియు వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల రవన్న ఆశయాల సాధనకు పోరాడుదాం.



**ఈనెల 10 న హైదరాబాదులో జరిగే రాయల 10వ సభను జయప్రదం చేయండి.**

**మాస్ లైన్ (ప్రజా పంథా) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి ప్రభాకర్ పిలుపు.**

**వేగుచుక్క న్యూస్, సిరికొండ:**

భారత దేశంలోనీ పరిస్థితులకు అనుకూలంగా సరైన విప్లవపంథా కోసం చివరిదాకా పోరాడిన విప్లవయోధుడు రాయల రవన్న అని, రవన్న స్పూర్తితో బలమైన విప్లవోధ్యమాలను నిర్మిద్దాంఅని మాస్ లైన్ (ప్రజా పంథా) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం మాస్ లైన్( ప్రజా పంథా) రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ నాయకుడిగా సుధీర్ఘకాలం రహస్యంగా పని చేసిన అమరుడు రాయల సుభాష్ చంద్రబోస్(రవి) అన్న వర్ధంతి సభ పోస్టర్స్ సిరికొండ మండలం లోని గడ్కోల్ గ్రామంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వి. ప్రభాకర్ మాట్లాడుతూ, రాయల రవన్న 40 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి భారత దేశ భౌతిక పరిస్థితులకు అనుగుణంగా విప్లవపంథా ఉండాలని, విప్లవకారులు ఐక్యంగా పనిచేయాలని తన చివరిదాకా ఊపిరి ఉన్నంతకాలం విప్లవోద్యమ నాయకుడిగా పని చేశారన్నారు. భారత దేశ సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా ప్రజాపంథా లైన్ ను మరింతగా బలపరచుకొని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత, రాయల స్ఫూర్తితో మరింత ఉత్తేజంతో విప్లవోద్యమాలను మరింతగా ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. పిడివాద తదితర ధోరణులను ఎదుర్కొని బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణానికి విప్లవ సైనికులంతా పూనుకోవాలని పిలుపునిచ్చారు. విప్లవోద్యమ నిర్మాత, ఆదర్శ కమ్యూనిస్టు అమరుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) పదో వర్ధంతి సభను ఈ నెల 10వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్నదనీ, ఈ సభకు విప్లవ శ్రేణులంతా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఈ సమావేశంలో మాస్ లైన్ (ప్రజాపంథా)రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ, నిజామాబాద్ రూరల్ జిల్లా నాయకులు ఆర్. రమేష్ , డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, బి బాబన్న, బి కిశోర్, ఏ అనిస్, ఎం సాయిరెడ్డి, మండల నాయకులు ఎం లింబాద్రి, ఎం నారగౌడ్,

ఇ రమేష్, జె బాల్ రెడ్డి, పి రమ, ఆర్ పుష్పలత, స్వప్న, ఎస్ కిశోర్, ఎల్ నరేష్, కె ఆశిస్, ఎస్ ఆశన్న, టీ పోషన్న తదితరులు పాల్గొన్నారు.

# తగ్గేదే లేదంటున్న ఇరాన్

టెహ్రాన్: ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను సరఫరా చేసినట్టు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శుక్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై

ఇరాన్-చైనా ఒప్పందం చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. కాగా.. ఇరాన్‌కు1979-1989 కాలంలో తొలిసారి ఆయుధాలు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనా ఆయుధ విక్రయాలను మరింత నియంత్రించాయి.




# నాణ్యమైన విద్యా.. "నలంద" లక్ష్యం..

- చిరు "దీపం"గా మొదలై ఆర్మూర్ ప్రాంతానికి వెలుగులు.
- కార్పొరేట్ కు ధీటుగా విద్యార్థులకు విద్యా బోధన.
- బావి భారత విద్యార్థులను తీర్చి దిద్దడం కోసం అన్నదమ్ముల కఠోర శ్రమ.
- జాతీయ స్థాయి విద్య అందించేందుకు యాజమాన్యం ప్రసాద్, సాగర్ ల కృషి.
- నేడు "నలంద హై స్కూల్" 22 వ వార్షికోత్సవం.




"నాణ్యమైన విద్య లక్ష్యంగా "నలంద" విద్యా సంస్థను 21 ఏళ్ల క్రితం స్థాపించారు. చిరు "దీపం" గా మొదలైన విద్యా సంస్థ ప్రస్థానం ఆర్మూర్ ప్రాంతానికి వెలుగులు నింపుతుంది. కార్పొరేట్ కు ధీటుగా విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ, బావి భారత విద్యార్థులను తీర్చి దిద్దడం కోసం అన్నదమ్ముల కఠోర శ్రమ చేస్తున్నారు. జాతీయ స్థాయి విద్య అందించేందుకు యాజమాన్యం ప్రసాద్, సాగర్ ల కృషి ఎంతగానో ఉంది. "నలంద హై స్కూల్" 22 వ వార్షికోత్సవం సంబరాలు శుక్రవారం జరుపనున్నారు".

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్:**

నలంద స్కూల్ 2004 సంవత్సరంలో వెంకటేశ్వర కాలనీ, మామిడిపల్లిలో గల వెంకటేశ్వర టెంపుల్ దగ్గర స్థాపించడం జరిగింది. ఆ సంవత్సరం 80 మంది విద్యార్థులతో ప్రారంభించగా, ప్రతి సంవత్సరం విద్యార్థుల అభివృద్ధి గురించి ఆలోచిస్తూ వారిని చదువులో ఎవులో ముందుండి విధంగా వారిని తీర్చిదిద్దారు. తర్వాత 2011-12 సంవత్సరంలో మామిడిపల్లిలోని హైదరాబాద్ రోడ్డు పక్కనగల సొంత స్థలంలో సొంత భవనాన్ని నిర్మించారు. అప్పుడు స్కూలు విద్యార్థుల సంఖ్య 320 తర్వాత దినదిన అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 2025- 26 సంవత్సరంలో వెయ్యి మంది విద్యార్థులతో ముందుకు సాగుతుంది.

NALANDA HIGH SCHOOL
Mamidipally, Armoor
KNOWLEDGE IS LIFE IGNORANCE IS DEATH
NALANDA HIGH SCHOOL
Nursery to X Class

**విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం మరువలేనివి: యాజమాన్యం.**

విద్యా సంస్థ ఎదుగుదలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మా తల్లిదండ్రులు సహకారం ఎంతో ఉందని యాజమాన్యం ప్రసాద్, సాగర్ లు పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అకాడమిక్ ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ విద్యార్థుల ఎదుగుదలలో తోడ్పాటు ఇవ్వటం జరుగుతుందన్నారు. వారిని చదువుతోపాటు క్రీడాల్లో కూడా ప్రతి సంవత్సరం జరిగే మండల స్థాయి గేమ్స్ లో మార్చి ఫస్ట్, కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ లో కూడా మంచి ప్రతిభ కనబరిచే విధంగా విద్యార్థులని సన్నద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ అభ్యాస్, హైదరాబాద్ ఒలంపియాడ్, ఐఐటి కాంపిటీషన్ పరీక్షలు నిర్వహిస్తూ, వాటిలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దటం జరుగుతుందని వివరించారు. వీటితో పాటు సైన్స్ డే, మ్యాథ్స్ డే వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల ఉల్లాసానికి కల్చరల్ ఆక్టివిటీస్, స్టేజ్ ఫియర్ పోగొట్టడానికి వారికి స్పీచ్ ఆక్టివిటీస్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి క్లాస్ రూంలో టీవీ, విద్యార్థులకు ఉపాధ్యాయులు ట్యాబ్ తో పాటు డిజిటల్ క్లాస్ ద్వారా బోధించడం. జరుగుతుందన్నారు. నలంద 22 వ వార్షికోత్సవం సందర్భంగా తమకు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## నేడు నలంద స్కూల్ 22 వ వార్షికోత్సవం.

**- హాజరు కానున్న ప్రముఖులు.**

ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద స్కూల్ 22 వ వార్షికోత్సవ సంబరాలు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు మరియు బంధుమిత్రులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్ లు తెలిపారు.నలంద 22 వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి గొనె లహరి- రఘు, ఆర్మూర్ విద్యాశాఖ అధికారి శ్రీ పింజ రాజ గంగారం, కౌన్సిలర్ శ్రీ విడుదల రవి గౌడ్, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ పోచంపాడు శ్రీనివాస్ , మరియు 8 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి డిచ్పల్లి శారద దినేష్, వీరితోపాటు టీవీ ప్రముఖులు జబర్దస్త్ ఫేమ్ సద్దాం హుస్సేన్, పటాస్ భాస్కర్, జబర్దస్త్ పులి, పటాస్ ఫ్రేమ్ యాంకర్ లిఖిత హాజరవుతున్నారని నలంద యాజమాన్యం తెలిపారు.

వేగుచుక్క





సంఘటనలు ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. ముఖ్యంగా నాగ చైతన్య పాత్ర చాలా సీరియస్, ఇంటెన్స్‌గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. భయానక ఘటనల మధ్య జరిగే కథలో ఆయన పాత్ర కీలకంగా ఉండబోతుందని గ్లింప్స్ సూచిస్తోంది. సినిమా కథలో గ్రామీణ నేపథ్యంలో జరిగే కొన్ని రహస్య సంఘటనలు, వాటి వెనుక ఉన్న శక్తులు, వాటిని ఎదుర్కొనే హీరో ప్రయాణం ప్రధానంగా ఉండొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎట్టకేలకు ఓటిటిలోకి .. భర్తమహాశయులకు విజ్ఞప్తి




మాస్ మహారాజ రవితేజ నటించిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి ప్రేక్షకుల నుంచి ఓ మాదిరి స్పందన అందుకుంది. అయితే ఈ సినిమా ఇప్పటి వరకు ఓటిటి స్ట్రీమింగ్ మాత్రం కాలేదు. సాధారణంగా థియేటర్ విడుదలైన సినిమాలు 4 నుంచి 6 వారాల్లో ఓటిటిలోకి వస్తాయి. అయితే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విషయంలో స్ట్రీమింగ్ కాలేదు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటిటి ఎ÷–లాట్‌ఫామ్ జీ 5 కొనుగోలు చేసింది. ఆ మధ్య స్ట్రీమింగ్ చేస్తున్నట్టు ప్రకటించారు కానీ అనుకోని కారణాల వలన వాయిదా వేశారు. అనేక మార్లు ఓటీటీ స్ట్రీమింగ్ వాయిదా వేసిన ఈ సినిమా మొత్తానికి ఓటీటీ రిలీజ్ డేట్ లాక్ చేసుకుంది. ఈ సినిమాను ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకురాబోతున్నారు. థియేటర్ రిలీజ్‌కు సుమారు 59 రోజుల తర్వాత ఓటిటిలో స్ట్రీమింగ్‌కు రానుండటం గమనార్హం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఎక్కువ క్షి విండోకి మధ్యలో ఎదురైన కొన్ని ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై చిత్ర బృందం లేదా ఓటిటి ఎ÷–లాట్‌ఫామ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరి ఈ సారైనా ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తుందో లేదా మరోసారి వాయిదా వేస్తారో మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది. మరి ఓటిటిలో విడుదలైన తర్వాత ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.


# ఫాంటసీ టచ్‌తో వృషకర్మ.. గ్లింప్స్ విడుదల

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా దీని గ్లింప్స్‌ను విడుదల చేశారు. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా కనిపించారు. ఆయనకు జోడీగా మీనాక్షి చౌదరి నటించారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్‌తో పాటు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ మరియు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ వర్మ దండు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే 'వృషకర్మ'పై సినీప్రియుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన గ్లింప్స్ ఆ ఆసక్తిని మరింత పెంచింది. ఈ గ్లింప్స్ చూస్తే సినిమా హారర్ థ్రిల్లర్‌తో పాటు సోషియో ఫాంటసీ అంశాల మేళవింపుగా రూపొందుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. విడుదలైన గ్లింప్స్‌లో మొదటి నుంచే ఒక మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేశారు. చీకటి సన్నివేశాలు, భయానకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అర్థం కాని

# తమిళ అమ్మాయి కొరియా టూర్..



మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కినా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉంది ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.







# వృషకర్మ ఈవెంట్‌లో కిందపడ్డ నాగచైతన్య

తన కెరీర్‌ల్ఓనే బెస్ట్ సినిమా అన్న దర్శకుడు కార్తీక్ దండు'వృషకర్మ' ఈవెంట్‌లో హీరో నాగచైతన్య పడిపోయారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్ ఐమ్యాక్స్ పీసీఎక్స్ స్క్రీన్‌లో గురువారం నిర్వహించారు. ఈ వేడుకలో చిత్ర బృందం స్పీచ్ పూర్తయ్యాక మీడియాతో చిట్‌చాట్ కోసం కుర్చీలను వేదికపై తీసుకొచ్చారు. ఓ కుర్చీలో నాగచైతన్య కూర్చోగానే అది ఒక్కసారిగా వంగిపోయింది. దీంతో, చైతన్య వెనక్కిపడిపోయారు. చిత్ర బృందం, అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. చైతన్యకు ఏమైనా దెబ్బ తగిలిందేమోనంటూ కంగారుపడ్డారు. అప్పటికే తేరుకున్న చైతన్య.. పక్కనే ఉన్న దర్శకుడు కార్తీక్ దండు సహాయంతో లేచి మరో కుర్చీలో కూర్చున్నారు. సిబ్బందిపై చైతన్య కాస్త అసహనం వ్యక్తం చేస్తూనే.. వృషకర్మ చిత్రం గురించి మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. విరూపాక్ష'తో టాలీవుడ్‌ను వణికించిన దర్శకుడు కార్తీక్ దండు, ఇప్పుడు నాగచైతన్యతో కలిసి 'వృషకర్మ' అనే భారీ మిథికల్ థ్రిల్లర్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో కార్తీక్ తన సినీ ప్రయాణం, అక్కినేని కుటుంబంతో తనకున్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కార్తీక్ మాట్లాడుతూ.. 'ఏ దర్శకుడికైనా తన హీరోకి కెరీర్ బెస్ట్ సినిమా ఇవ్వాలని ఉంటుంది. నేను అక్కినేని నాగచైతన్యకు తన కెరీర్‌లోనే ది బెస్ట్ సినిమా ఇస్తున్నాను' అని కార్తీక్ దండు ఎంతో కాన్ఫిడెంట్‌గా చెప్పారు. అంతేకాకుండా, 'నాకు సినిమాపై ఇష్టం పెరగడానికి కారణం కింగ్ నాగార్జున గారే. ఆయనే నా మొదటి హీరో. అలాంటిది ఈరోజు ఆయన అబ్బాయితో సినిమా చేయడం, అది కూడా ఇంత పెద్ద స్థాయిలో చేయడం నా అదృష్టం' అంటూ తన అభిమానాన్ని చాటుకున్నారు.

# ఉగాదికి ఉస్తాద్ ఊచకోత

## 19ననే వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్

'ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఉగాదికి దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు అధికారికంగా వెల్లడించారు. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు తెలిపారు. 'ఈ ఉగాదికి ఉస్తాద్ ఊచకోత' అంటూ కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేయాలని భావించారు. అన్ని పనులు పూర్తి కావడంతో వారం ముందుగానే మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. పోలీస్ ఆఫీసర్‌గా పవన్ స్టైలిష్‌గా కనిపించనున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, వీడియోలు మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి.



# రష్మిక సెకెండ్ ఇన్నింగ్స్ ఎలా ఉండబోతుంది?

మొత్తానికి నేషనల్ క్రష్ రష్మికా మందన్నా ఓ ఇంటిదైపోయింది. నటుడు విజయ్ దేవరకొండను ప్రేమ వివాహం చేసుకుని ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టింది. తెలంగాణ ఇంట కోడలవుతానని రష్మిక ఏనాడు ఊహించి ఉండదు. నట జర్నీ లో భాగంగా ఇదంతా అనుకోకుండా జరిగిన ప్రక్రియ. ఏది ఏమైనా ప్రేమించిన చెలికాడుని వివాహం చేసుకుని కొత్త జీవితం ప్రారంభించడం గొప్ప విషయం. నిండు నూరేళ్లు ఆ నవదంపతుల జీవితం సంతోషంగా సాగిపోవాలని ఆశీద్దాం. ఇక రష్మిక కెరీర్ లో సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభమైనట్లే. ాాశ్రీంశీ =ముం – టాప్ హీరోయిన్ చైర్ ఇంకా ఖాళీగానే? ాాంజవతీఅంవఎవత్ ఇకపై తన సినీ ప్రయాణాన్ని ఎంత కొత్తగా ప్లాన్ చేస్తుంది? అన్నది ఆసక్తికరం. భర్త కూడా నటుడే కాబట్టి నటిగా రష్మికు ఎలాంటి కండీషన్లు పెట్టడు అన్నది అంతా భావిస్తున్నది. స్వేచ్ఛగా సినిమాలు చేసుకునే వెసులబాటు రష్మికకు ఉంటుంది. అయితే పాత్రల పరంగా రష్మిక ఎంత సెలక్టివ్ గా ఉంటుంది అన్నది కీలకం. పెళ్లికి ముందు రష్మిక వెండి తెరపై ఎంతో బోల్డ్ గా కనిపించింది. గ్లామర్ పాత్రల పరంగా ఏనాడు వెనకడుగు వేసింది లేదు. పూర్తిగా దర్శకుల హీరోయిన్ గానే పనిచేసింది. బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత అక్కడ సంస్కృతికి చాలా సులభంగా అర్దం చేసుకుంది. ాాశ్రీంశీ =ముం – తోబుట్టువులు తల్లిదండ్రులే వేధించారు.. యూట్యూబర్ సంచలన ఆరోపణలు! అక్కడ సెలబ్రిటీస్ లో మింగిల్ అవ్వడానికి పెద్దగా సమయం తీసుకోలేదు. తనదైన చలాకీ తనంతో నార్త్ హీరోయిన్లతో కలిసి పోయింది. అక్కడ నటించింది కొన్ని సినిమాలే అయినా? ప్రత్యేకమైన ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. అయితే బాలీవుడ్ లో ప్రయాణం ఇప్పుడే మొదలైంది. అక్కడ తాను సాధించాల్సింది ఇంకా చాలానే ఉంది. నటిగా అంతిమంగా బాలీవుడ్ లోనే స్థిరపడాలి అన్నది అమ్మడి డ్రీమ్.